

దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి జాతర వద్ద భక్తుల రద్దీ



జాతర వద్ద బోనాలతో శివసత్తుల ప్రదర్శన..



ఆలయం సమీపంలో హైవేపై ఏర్పడిన ట్రాఫిక్ జామ్‌ను కంట్రోల్ చేస్తున్న పోలీస్ సిబ్బంది



ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



ఆలయం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్న కొబ్బరికాయలు



ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

క్లుప్తంగా

ఏఎస్పీ నాగేశ్వర్‌రావు సతీమణి మృతికి సంతాపం

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు సతీమణి నూతన్ ఫ్లవర్ ఆకాల మరణం పట్ల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మంగళవారం సంతాపం తెలిపారు. ఆమె మరణం కుటుంబానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావుకు ధైర్యం చేకూర్చాలని భగవంతుని కోరుతున్నానని చెప్పారు.

హుండీ లెక్కింపు

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాముల జాతర సందర్భంగా భక్తులు చెల్లించిన కానుకల హుండీని మంగళవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి మాట్లాడారు. రూ. 2,38,785 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాజీవ్‌గాంధీ, కీర్తి వెంకట్రావుగౌడ్, దొంతగాని రాంబాబు, గొట్టిపర్తి గోవింద్, షేక్ చాంద్‌పాషా, అనంతుల అంజయ్య, పూజారి గోపయ్య, జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, వీరయ్య, గోపయ్య పాల్గొన్నారు.

అంజమ్మ మృతి తీరనిలోటు



నివాళులర్పిస్తున్న కిషోర్, తదితరులు

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్, బీఆర్‌ఎస్ నాయకురాలు జలగం అంజమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, బీఆర్‌ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లావుడ్యా వెంకన్న, దామెర్ల వెంకన్న, మల్లు కళింగారెడ్డి, బీకు, జలేందర్, వల్లపు యాకయ్య, తోట మురళి, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

తిరుమలగిరి : ఈ నెల 19న తుంగతుర్తిలో జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కమిటీ గౌరవ అధ్యక్షుడు దరావత్ జమ్మిలాల్, అధ్యక్షుడు బానోతు రాములునాయక్ కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గం ఆదర్శణీయమని అన్నారు. ఈ సమావేశంలో కిష్టునాయక్, హీరూనాయక్, మోహన్‌నాయక్, రవినాయక్, భాస్కర్, రామోజీ, ప్రేమ్‌ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టాటా ఏస్ బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు



బోల్తా పడిన టాటా ఏస్ వాహనం

తిరుమలగిరి : కొబ్బరిబోండాల లోడుతో వెళ్తున్న టాటా ఏస్ వాహనం మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమా స్కూల్ సమీపంలో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ శేఖర్‌తోపాటు ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారికి నాగారం మండలంలో హెల్త్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మెరుగు యాదగిరి ప్రాథమిక చికిత్స అందజేశారు. అనంతరం పోలీసులు క్షతగాత్రులను 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పశువుల కొట్టం దగ్ధం

అర్వపల్లి : సీతారాంపురం గ్రామంలో చెందిన రాసాల రాములుకు చెందిన పశువుల కొట్టానికి మంగళవారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. దీంతో కొట్టంతోపాటు అందులో ఉన్న ఎద్దుల బండి, 100పైపులు, ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో రూ. 2లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. విషయాన్ని తహసీల్దార్ శ్రీనివాసులుకు తెలియజేయగా.. కార్యాలయ సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామా చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు రాములు విజ్ఞప్తి చేశారు.



దగ్ధమైన పశువుల కొట్టం

బహుజన సంస్కృతికి నిలయం పెద్దగట్టు



ఆలయ ప్రాంగణంలో భేరీ వాయిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

సూర్యాపేట / భానుపురి (సూర్యాపేట) : బహుజన సంస్కృతికి నిలయం పెద్దగట్టు అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వయంగా డోల్ వాయిస్తూ సంప్రదాయ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, బీసీ నేతలు తన్నీరు రాంప్రభు, ఉప్పల మధు యాదవ్, సంపత్ నాయుడు, వెంకటనారాయణ, బూడిద మల్లికార్జున యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జాతరలు సంస్కృతి, సంప్రదాయాలకు వారధి



నీలం మధు ముదిరాజ్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : తెలంగాణలో నిర్వహించే జాతరలు సంస్కృతి, సంప్రదాయాలకు వారధి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. దురాజ్‌పల్లి పెద్దగట్టు (గొల్లగట్టు) లింగమంతుల స్వామిని మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, రమేష్, కోల కరుణాకర్, అశోక్, లింగన్న, ప్రసాద్, నరేష్, మహేష్, మనోహర్, వినయ్, కోటి, వికాస్, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

సంత.. దొంగలతో చింత

- అర్వపల్లిలోని సంతలో సెల్‌ఫోన్ దొంగతనాలు
- మండలంలో ఇప్పటివరకు 50 ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులు
- పోలీస్ స్టేషన్‌లో పెరుగుతున్న ఫిర్యాదులు.. 20 పైగానే రికవరీ

అర్వపల్లి : సెల్‌ఫోన్‌ల చోరీతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా బస్సుల్లో ప్రయాణికులు ఎక్కే, దిగే సమయంలో, సభలు, సమావేశాలు జరిగే ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రదేశాలను ఎంచుకొని దొంగలు ప్రజల నుంచి సెల్‌లను చోరీ చేస్తున్నారు. ఈ చోరీలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో ఏడాది నుంచి ఇప్పటి వరకు 50కి పైగానే సెల్‌ఫోన్‌లు చోరీ అయ్యాయి. అర్వపల్లిలో ప్రతి మంగళవారం జరిగే సంతను టార్గెట్‌గా చేసుకొని దొంగలు సెల్‌ఫోన్‌లను చోరీ చేస్తున్నారు.

ఒకేరోజు 10కి పైగానే ఫోన్‌ల చోరీ..

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో ప్రతి మంగళవారం సంత జరుగుతుంది. అయితే గత మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి సరుకుల కోసం అంగడికి వచ్చిన వారిలో 10 మంది వద్ద దొంగలు సెల్‌ఫోన్‌లను చోరీ చేశారు. ఇందులో ఐదుగురు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి మండలాలకు చెందిన కూరం రాంబాబు, పొట్టిపాక సైదులు, ఆకుల సోమయ్య, గుగులోతు కమలమ్మ, దాసరి భిక్షంలు వెంటనే ఐఎంఈఆర్ నంబర్‌లతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇప్పటికే ఇద్దరి ఫోన్‌లను పోలీసులు రికవరీ చేశారు. మిగిలిన వాటికోసం ప్రయత్నిస్తున్నారు. ఏడాది కాలంలో దాదాపు 50మంది బస్సులు, వివిధ ప్రదేశాల్లో సెల్‌ఫోన్‌లను పోగొట్టుకోగా అందులో సగం వరకు పోలీసులు రికవరీ చేశారు. సెల్‌ఫోన్‌ల దొంగలు పెరిగినందున జాగ్రత్తగా ఉండాలని పోలీసులు ప్రజలు సూచిస్తున్నారు.

రూ. 15వేల సెల్‌ఫోన్ పోయింది



గత మంగళవారం అర్వపల్లి సంతకు కూరగాయల కోసం వచ్చాను. కూరగాయలు కొనుగోలు చేస్తున్న సమయంలో దొంగలు జేబులో ఉన్న సెల్‌ను చోరీ చేశారు. వెంటనే ఐఎంఈఆర్ నంబర్, ఆధార్‌కార్డు నంబర్‌లతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. రికవరీ కావాల్సి ఉంది.

– కూరం రాంబాబు, జాజిరెడ్డిగూడెం

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



సెల్‌ఫోన్‌ల చోరీ కేసులు ఎక్కువయ్యాయి. ప్రజలు తమ ఫోన్‌లను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి. స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 20కి పైగానే ఫోన్‌లను రికవరీ చేశాం. అయితే సెల్‌ఫోన్ పోయిన వెంటనే ఆధార్‌కార్డు, ఐఎంఈఆర్ నంబర్, మీ సేవా చలానా నంబర్ తీసుకొని స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే రికవరీ చేస్తాం.

– సీహెచ్. బాలకృష్ణ, ఎస్‌ఐ, అర్వపల్లి

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



తుంగతుర్తి : రావులపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పరీక్ష సామగ్రిని పంపిణీ చేస్తున్న దాత



మద్దిరాల : చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో..

తుంగతుర్తి : రావులపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చిన్నికృష్ణ యాదవ్ మంగళవారం పరీక్షసామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నన్నెబోయిన సుధాకర్ యాదవ్, సుమన్, ప్రవీణ్, గణేష్, యశ్వంత్, శ్రీను, యూత్ కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి సహకారంతో మంగళవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పశుల అశోక్ యాదవ్, చిన్ననెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి చాగంటి హరీష్ అతడి బర్త్‌డే సందర్భంగా పరీక్ష ప్యాడ్‌లతోపాటు పెన్నులను వేర్వేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ సభ్యులు మరికంటి అశోక్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం షాజాద్ బీ పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లోని శ్రీ త్రికుటేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పోగుల జానయ్య, గౌరవ అధ్యక్షులుగా కొండా జానకిరాములు, సంకరమద్ది శ్రవణ్‌కుమార్‌రెడ్డి, సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, సుధీర్ రెడ్డి, ఏపూరి నగేష్, ఉపాధ్యక్షులుగా ఒగ్గు దేవయ్య, మచ్చ బక్కయ్య, సంకరమద్ది జగ్గారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మీసాల సోమయ్య, కార్యదర్శులుగా ఎదుళ్ల రాంరెడ్డి, రాయి రమేష్, కందుకూరి నరేష్, కోశాధికారిగా సంకరమద్ది దామోదర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నారాయణ వెంకట్‌రెడ్డి, మీసాల ఇంద్రయ్య, శ్రవణ్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

క్రీడోత్సవాల ఏర్పాట్లు పరిశీలన



అర్వపల్లి దేవాలయం ఎదుట క్రీడాప్రాంగణాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీడీ, పీఈటీలు

అర్వపల్లి : అర్వపల్లిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం నుంచి ఈ నెల 21 వరకు మూడు రోజులపాటు నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ టు ఆల్ బాలుర కబడ్డీ క్రీడోత్సవాల ఏర్పాట్లను మంగళవారం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి పరిశీలించారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక టీంలు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ధర్మకర్త రాగి అనిల్, పీడీ, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మల్లేష్, పీఈటీ ఎల్. సైదులు, సైదుల కిరణ్, ఈద కోటిప్రసాద్, మేడి సంపత్, ఎ. యాదగిరి పాల్గొన్నారు.

స్థల పరిశీలన

మద్దిరాల : కుక్కడం అంగన్‌వాడీ కేంద్రం1, 2లలో, పోలుమల్ల అంగన్‌వాడీ కేంద్రంలో మరుగుదొడ్ల ఏర్పాటుకు మంగళవారం ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, సీడీపీఓ శ్రీజ మంగళవారం స్థల పరిశీలన చేశారు. అనంతరం చిన్నారులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తేజశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు హైమావతి, శ్రీవాణి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమంత వాహన సేవ



హనుమంత వాహన ఊరేగింపు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్ధరాత్రి హనుమంత వాహన సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంత వాహనంపై నర్సింహస్వామి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవిలు కొలువుదీరారు. స్వామివారు శ్రీరాముడి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి, అమ్మవార్లను భక్తులు హనుమంత వాహనంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ధర్మకర్త రాగి అనిల్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఈఓ వై. శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహమూర్తి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు జాజిరెడ్డిగూడెంలో జరిగిన యల్లమ్మ పండుగ వేడుకల్లో పాల్గొని పూజలు జరిపారు. అర్వపల్లి దేవాలయంలో కిషోర్‌ను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మాజీ ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, గుండగాని అంబయ్యగౌడ్, నాయకులు పందిరి యుగేందర్, సోమిరెడ్డి, డాక్టర్ రామకోటి, కడారి నరేష్, ప్రభు, గోసుల విజయ్, కోటమర్తి మల్లయ్య, లింగరాజు, డాక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

నీలం మధుముదిరాజ్ ప్రత్యేక పూజలు

ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మెదక్ ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధుముదిరాజ్ అన్నారు. అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మధుముదిరాజ్‌తోపాటు సంఘం నాయకులను దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మెపా జిల్లా అధ్యక్షుడు కోలా కర్ణాకర్, డాక్టర్ ఊర రామ్మూర్తియాదవ్, భారి అశోక్, దాసరి వీరన్న, ఆకుల రాజేష్, బైరబోయిన శ్రీనివాస్, పోల్దాస్ నరేష్, కాంగ్రెస్ పార్టీ, ముదిరాజ్‌సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సింహాచలం దేవస్థాన అర్చకుడి సందర్శన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లా ప్రముఖ దేవస్థానం సింహాచలం వరహాలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అర్చకుడు పవన్‌కుమార్‌ఆచార్యులు అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక దేవాలయ అర్చకులు రాంబాబు అయ్యంగార్, పవన్‌కుమార్‌లు ఆలయ విశిష్టతను సింహాచలం అర్చకుడికి తెలియజేశారు. అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, ధర్మకర్త రాగి అనిల్, బైరబోయిన మహరాజు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్, నాయకులు

ఇన్సూరెన్స్ చేస్తేనే బ్యాంకు రుణాలు

- రైతులకు కొర్రీలు పెడుతున్న బ్యాంక్ అధికారులు



తుంగతుర్తిలోని ఎస్‌బీఐ

తుంగతుర్తి : బ్యాంకుల్లో పంట రుణాల కోసం వెళుతున్న రైతులకు బ్యాంక్ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. ఇన్సూరెన్స్ చేయకపోతే పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయాల్సిందేనని, మీకు ఇచ్చే రుణంలోనే ఇన్సూరెన్స్ కట్ చేస్తామని చెబుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో రైతులు ఇన్సూరెన్స్‌కు సంబంధించిన కాగితాలపై సంతకాలు చేస్తూ పంట రుణాలను తీసుకుంటున్నారు. తాము ఇన్సూరెన్స్ పాలసీ చేయమని నిరాకరించే రైతులను బ్యాంకు అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్యాంకులోనే ఉండేటట్లు చేసి వారికి రుణాలు ఇవ్వడంలేదని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి ఇన్సూరెన్స్ పాలసీతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పంట రుణాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఇన్సూరెన్స్ చేయమంటున్నారు

తుంగతుర్తిలోని ఎస్‌బీఐకి పంట రుణం కోసం వెళితే ఇన్సూరెన్స్ పాలసీ చేయమంటున్నారు. పాలసీ చేస్తేనే పంట రుణం ఇస్తామని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. ఇన్సూరెన్స్ వద్దని చెబితే రుణం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అధికారులు స్పందించి ఇన్సూరెన్స్ లేకుండా పంట రుణాలను ఇవ్వాలి.

– ఎల్లబోయిన రాజు, రైతు తుంగతుర్తి

నీటి కోసం రైతుల ఆందోళన

ఆత్మకూర్(ఎస్) : సాగునీటి కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఎస్సారెస్పీ నీళ్లు సరిపడా వదలకపోవటం, వచ్చిన నీరు కూడా కొన్ని ప్రాంతాలకే అందుతుండడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి ఆత్మకూరు, పెన్‌పహాడ్, చివ్వెంల, మోతె మండలాల రైతులు సాగు పనులు చేపడుతున్నారు. కానీ నీరు సరిపడా అందక వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల నీటి కోసం పెన్‌పహాడ్ రైతులు ఆందోళన చేసినా ఫలితం లేకుండాపోయింది. దీంతో మంగళవారం ఆత్మకూరు, చివ్వెంల, పెన్‌పహాడ్ మండలా ల రైతులు మరోసారి 36ఎల్ వద్దకు చేరి కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. ఎక్కువ మొత్తంలో నీటిని వదిలి తమ పొలాలు ఎండిపోకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

అంతర్గత మార్కుల పరిశీలన



విద్యార్థుల మార్కుల రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ, ఎంఎన్‌ఓ, ఉపాధ్యాయులు

అర్వపల్లి : బాలెంలలో నడుస్తున్న జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయాన్ని మంగళవారం ఎంఈఓ బి. బాలునాయక్, మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థుల అంతర్గత మార్కుల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. నర్సయ్య, డి. యల్లయ్య, ఆర్. సైదులు, పి. సురేష్, గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం. అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



చేతి సంచులు పంపిణీ చేస్తున్న గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్

నూతనకల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు డి. శివయ్య తెలిపారు. నూతనకల్ మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రీన్‌క్లబ్ అధ్యక్షుడు నరేందర్ మంగళవారం విద్యార్థులకు పర్యావరణ హిత చేతి సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనకోసం, భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ విధిగా పర్యావరణ పరిరక్షణ బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, సువర్ణలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు చౌగాని వెంకయ్యగౌడ్, హరికృష్ణ, ఉమారాణి, వెంకయ్య, శమీమ్ సుల్తానా, ప్రశాంతి, సుధీర్, విజయలక్ష్మి, సైదయ్య పాల్గొన్నారు.